నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఎన్ఐఎఫ్ఎఫ్‌టీ, రాంచీలో ఎంటెక్

రాంచీ (ఝార్ఖండ్)లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ 2023-2025 విద్యా సంవత్సరానికి ఎంటెక్ (స్పాన్సర్డ్/ సెల్ఫ్ స్పాన్సర్డ్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: ఫౌండ్రీ-ఫోర్జ్ టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ మెటలర్జీ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్.
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఎస్సీ.
దరఖాస్తు రుసుము: రూ.500.
ఎంపిక: ఇంటర్వ్యూ/ రాత పరీక్ష ఆధారంగా.
దరఖాస్తుకు చివరి తేదీ: 16-08-2023.
ఇంటర్వ్యూ/ రాత పరీక్ష: 01-09-2023.
తరగతుల ప్రారంభం: 18-09-2023.
వెబ్‌సైట్: https://www.niamt.ac.in/

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)

దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో పీజీ, డాక్టోరల్ కోర్సుల్లో ప్రవేశానికి ఏటా నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)-2024 నోటిఫికేషన్ తాజాగా విడుదలైంది.
అర్హతలు: ఇంజినీరింగ్/ టెక్నాలజీ/ ఆర్కిటెక్చర్/ సైన్స్/ హ్యూమానిటీస్‌లో బ్యాచిలర్ డిగ్రీ. ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: అభ్యర్థులకు గరిష్ఠ పరిమితి లేదు.
దరఖాస్తు ఫీజు: రూ.1800 (జనరల్ అభ్యర్థులకు), రూ.900 (మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు).
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం: 24-08-2023.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 29-09-2023.
అపరాధ రుసుముతో దరఖాస్తుకు చివరితేదీ: 13-10-2023.
పరీక్ష తేదీలు: 03-02-2024, 04-02-2024, 10-02-2024, 11-02-2024.
పరీక్ష ఫలితాల విడుదల: 16-03-2024.
వెబ్‌సైట్: https://gate2024.iisc.ac.in/

మనూలో ఉచిత సివిల్స్ ప్రిలిమ్స్ కోచింగ్

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ (ఆర్‌సీఏ).. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ)- 2024 సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తోంది. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు వసతి సౌకర్యమూ కల్పిస్తారు.
అర్హత: ఏదైనా డిగ్రీ. మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.
దరఖాస్తుకు చివరి తేదీ: 04-09-2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 17-09-2023.
ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి: 25-09-2023.
ఇంటర్వ్యూ తేదీ: అక్టోబరు 3, 4.
తుది ఫలితాల వెల్లడి: 09-10-2023.
అడ్మిషన్ తేదీలు: 10-15 అక్టోబర్, 2023.
తరగతుల ప్రారంభం: 16-10-2023.
వెబ్‌సైట్: https://manuu.edu.in/

అప్రెంటిస్‌షిప్

ఏపీఎస్ఆర్‌టీసీ- విజయనగరం జోన్‌లో అప్రెంటిస్ ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్‌టీసీ), విజయనగరం జోన్... కింది ట్రేడుల్లో అప్రెంటిస్ శిక్షణకు సంబంధించి ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ప్రకటించింది.
ట్రేడులు: డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, షీట్ మెటల్ వర్కర్, పెయింటర్, మెషినిస్ట్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మ్యాన్ వర్కర్, మిల్ రైట్ మెకానిక్.
అర్హత: అభ్యర్థి సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.
ఎంపిక: విద్యార్హతల్లో వచ్చిన మార్కులు, ఇంటర్వ్యూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా.
సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫీజు: రూ.118.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-08-2023
తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల ధ్రువపత్రాల పరిశీలన తేదీ: 18-08-2023
విశాఖపట్నం, అనకాపల్లి, సీతారామరాజు జిల్లాల ధ్రువపత్రాల పరిశీలన తేదీ: 19-08-2023
శ్రీకాకుళం, పార్వతిపురం మన్యం, విజయనగరం జిల్లాల ధ్రువపత్రాల పరిశీలన తేదీ: 21-08-2023
ధ్రువపత్రాలు పరిశీలించే స్థలం: ఆర్‌టీసీ, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, వీటీ అగ్రహారం, విజయనగరం.
వెబ్‌సైట్: https://www.apprenticeshipindia.gov.in/

గ్రాడ్యుయేట్, డిప్లొమా, ఐటీఐ అప్రెంటిస్‌లు

మహారాష్ట్ర నాసిక్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), ఎయిర్‌క్రాఫ్ట్ డివిజన్ 2023-24 ఏడాదికి సంబంధించి అప్రెంటిస్ శిక్షణలో భాగంగా గ్రాడ్యుయేట్, డిప్లొమా, ఐటీఐ స్ట్రీమ్‌లో 647 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 186
2. డిప్లొమా అప్రెంటిస్: 111
3. ఐటీఐ అప్రెంటిస్: 350
● **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్:** ఏరోనాటికల్, కంప్యూటర్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్, మెకానికల్, ప్రొడక్షన్, కెమికల్ ఇంజినీరింగ్, ఆర్ట్స్, కామర్స్, సైన్స్, ఫార్మసీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్.
● **డిప్లొమా అప్రెంటిస్:** ఏరోనాటికల్, సివిల్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్, మెకానికల్ ఇంజినీర్, ల్యాబ్ అసిస్టెంట్, హోటల్ మేనేజ్‌మెంట్, నర్సింగ్ అసిస్టెంట్.
● **ఐటీఐ అప్రెంటిస్:** ఫిట్టర్, టూల్ అండ్ డై మేకర్, టర్నర్, మెషినిస్ట్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మ్యాన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, పెయింటర్, షీట్ మెటల్ వర్కర్, మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, వెల్డర్, స్టెనోగ్రాఫర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్.
అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ.
స్టైపెండ్: నెలకు గ్రాడ్యుయేట్‌లకు రూ.9,000; డిప్లొమా హోల్డర్లకు రూ.8,000; ఐటీఐ చదివినవారికి రూ.8,000.
దరఖాస్తు ఫీజు: లేదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23-08-2023.
డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీలు: సెప్టెంబరు 04 నుంచి 16 వరకు.
వెబ్‌సైట్: https://hal-india.co.in/

ప్రాంప్ట్ ఇంజినీర్.. కొత్త ఉద్యోగం!

గత ఆరేడు నెలలుగా ఐటీలో ఓ కొత్త తరహా ఉద్యోగం పేరు ఎక్కువగా వినపడుతోంది, అదే ప్రాంప్ట్ ఇంజినీరింగ్. ఇందులో నైపుణ్యం చూపించగలిగిన అభ్యర్థులు కోట్లలో ప్యాకేజీలు సాధించడమే దీనికి కారణం. ప్రత్యేకమైన డిగ్రీలు అక్కర్లేని ఈ ఉద్యోగానికి.. టెక్నాలజీ, ఆంగ్ల భాష మీద పట్టు ఉంటే చాలు. ఇంకా దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళితే..

ఫొటో: నాయుడు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగం రోజురోజుకూ అధికమవుతోంది. వ్యక్తిగతంగా వీటిని ఉపయోగించినప్పుడు పెద్దగా కసరత్తు అవసరం లేకపోయినా.. సంస్థాగతంగా ఈ టూల్స్‌ను వాడి అభివృద్ధికి తోడ్పడాలంటే సరైన నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు అవసరం. ఇక్కడే ప్రాంప్ట్ తెలిసిన నిపుణులు కంపెనీలకు అవసరమవుతున్నారు. దీంతో వీరికి డిమాండ్ పెరిగింది.

ఎందుకు?

ప్రత్యేకమైన అప్లికేషన్లకు లాంగ్వేజ్ మాడ్యూల్స్‌ను సిద్ధం చేయడంలో ప్రాంప్ట్ ఇంజినీర్లు ముఖ్యపాత్ర పోషిస్తారు. కచ్చితత్వాన్ని కొనసాగిస్తూ అధికశాతం అవసరమైన సమాధానాలు వచ్చేలా చేస్తారు. ఏఐ మాడ్యూల్స్ వినియోగదారులకు అద్భుతంగా సమాధానాలు ఇవ్వగలవు, కానీ వాటికి సరైన శిక్షణ లేకపోతే అవి అసంపూర్తిగా, సమగ్రత లేని జవాబులు ఇచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే వీటికి శిక్షణ ఇచ్చే ప్రాంప్ట్ ఇంజినీర్లు అవసరం.

ఏంటిది..?

స్థూలంగా చెప్పాలంటే.. ప్రాంప్ట్ ఇంజినీరింగ్ అనేది ఏఐ నుంచి అత్యంత కచ్చితమైన, అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు అడగాల్సిన ప్రశ్నలు ఏంటో గుర్తించడం. దీనికి స్థిరమైన భాషాజ్ఞానం అవసరం. ఇదేమంత సులభమైన పని కాదు. ఏ లాంగ్వేజ్ ఇన్‌పుట్‌కు ఏఐ ఎలా ప్రతిస్పందిస్తుందో తెలుసుకునేందుకు ఈ ఇంజినీర్లు భాష లోతుల్లోకి వెళ్లి పరిశోధన చేస్తారు. వివిధ రకాలైన ప్రాంప్ట్‌కు ఎలా స్పందించాలనే విషయమై ఏఐకు శిక్షణ కూడా ఇస్తారు. ఈ ఉద్యోగాన్ని ప్రోగ్రామింగ్, ఇన్‌స్ట్రక్టింగ్, టీచింగ్‌ల సమ్మేళనంగా చెప్పవచ్చు. ఇందుకోసం వీరు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ), నేచురల్ లాంగ్వేజ్ అండర్‌స్టాండింగ్ (ఎన్ఎల్‌యూ) అనే టెక్నాలజీలను వినియోగిస్తారు. ప్రాంప్ట్ ఇంజినీర్లు అనలిటిక్స్‌ను అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఏఐ ప్లాట్‌ఫామ్స్ ప్రవర్తన, ప్రదర్శనను అంచనా వేసేందుకు ఇన్‌పుట్స్ - ఔట్‌పుట్స్‌ను గమనించాల్సి ఉంటుంది. ఏఐ నుంచి సరైన సమాచారం కావాలంటే.. ఆ సమాచారాన్ని సూచించేలాంటి కచ్చితమైన ప్రశ్నలు అడగటం ముఖ్యం. ఎందుకంటే యూజర్‌కు ఏం కావాలో ఏఐకి తెలియదు. అడిగినదానికి మాత్రమే సమాధానం ఇస్తుంది. పెద్దస్థాయిలో ఉపయోగించినప్పుడు ఈ అంశం కొత్త కెరియర్ అవకాశాలను సృష్టిస్తోంది.

భవిష్యత్తు..

ఏఐ ఉపయోగం పెరిగేకొద్దీ ప్రాంప్ట్ ఇంజినీరింగ్ అవసరం పెరుగుతుంది. డైవర్సిఫికేషన్, స్పెషలైజేషన్, స్టాండర్డైజేషన్ అనే పద్ధతిలో ఐటీ మాదిరిగానే ఇదీ అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం చాట్‌జీపీటీ వంటి కమర్షియల్ ఏఐ ఇంకా అభివృద్ధి దశలో ఉందని చెప్పవచ్చు. త్వరలో ఇటువంటివి చాలా మోడల్స్ రానున్నాయి, అందులో కొన్ని మార్కెట్‌ను ఆక్రమించుకుంటాయని నిపుణుల అంచనా. అందుకే ఏఐ ఆధారిత ఉద్యోగాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ఈ ప్రాంప్ట్ ఇంజినీర్లకు సమీప భవిష్యత్తులో మరింతగా అవకాశాలు పెరుగుతాయని చెప్పవచ్చు.

నైపుణ్యాలు..

ప్రాంప్ట్ ఇంజినీరింగ్‌లో రాణించాలనుకునే అభ్యర్థులకు ప్రధానంగా కొన్ని నైపుణ్యాలు అవసరం. ఆంగ్లభాషపై పట్టు, బలమైన వెర్బల్ - రిటన్ స్కిల్స్ ఉండాలి. ప్రోగ్రామింగ్‌లో ప్రొఫిషియెన్సీ, ఏఐ టెక్నాలజీ పనితీరుపై అవగాహన, డేటా అనాలిసిస్‌లో అనుభవం, ఇతర ఉద్యోగాల మాదిరిగానే చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి.
▼ వీటితోపాటు ప్రాంప్ట్ ఇంజినీర్లకు ప్రాబ్లమ్ సాల్వింగ్, అనలిటికల్ స్కిల్స్, క్రాస్ ఫంక్షనల్ టీమ్స్‌తో అనుసంధానమై పనిచేసే లక్షణాలు ఉండాలి.

బాధ్యతలు

ప్రాంప్ట్స్ రూపకల్పన - అభివృద్ధి: ఈ ఇంజినీర్లు ప్రాంప్ట్‌కు కాన్సెప్టు తయారుచేసి, డిజైన్ చేసి డెవలప్ చేస్తారు. ఇందులో భాగంగా వీరు కాంటెక్స్ట్‌ను అర్థం చేసుకోవడం, యూజర్ అవసరాలు తెలుసుకోవడం... చాట్ బోట్స్, వాయిస్ అసిస్టెంట్స్, రికమెండేషన్ సిస్టమ్స్ వంటి వాటికి యూజర్ ఫ్రెండ్లీ ప్రాంప్ట్స్‌ను తయారుచేయడం వంటి విధులు నిర్వర్తిస్తారు.

టెస్టింగ్ - రిఫైన్‌మెంట్ : తాము తయారుచేసిన ప్రాంప్ట్స్‌ను పరీక్షించడం, లోపాలను సవరించడం, ఇంకా మెరుగ్గా చేయడం చేస్తారు.

బృందంగా..: ఏఐ ప్రాంప్ట్ ఇంజినీర్లు అధికశాతం డేటా సైంటిస్ట్‌లు, మెషీన్ లెర్నింగ్ ఇంజినీర్లు, యూఎక్స్/యూఐ డిజైనర్లు వంటి వారితో కలిసి పని చేస్తారు. వీరు నిరంతరంగా తమ ప్రాంప్ట్‌ల పనితీరును గమనిస్తూ, పాతవాటిని సమీక్షిస్తూ మెరుగుపరుస్తారు.

అవ్వడం ఎలా?

కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా సైన్స్, అనుబంధ సబ్జెక్టుల్లో కనీసం డిగ్రీ ఉండాలి. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లపై గట్టి పట్టు సంపాదించాలి. ఏఐ, ఎన్ఎల్‌పీ అప్లికేషన్లకు విరివిగా ఉపయోగిస్తూ ఉండటం వల్ల పైతాన్ లాంగ్వేజ్‌ను కచ్చితంగా నేర్చుకోవాలి. జావా, ఆర్, జావాస్క్రిప్ట్‌లపై అవగాహన అవసరం. ఏఐ, ఎన్ఎల్‌పీ, ఎన్ఎల్‌యూ, అనుబంధ సబ్జెక్టుల్లో స్పెషలైజ్డ్ మాస్టర్స్ డిగ్రీ ఆన్‌లైన్‌లో చేయవచ్చు. వీటితోపాటు న్యూరల్ నెట్‌వర్క్స్, డీప్ లెర్నింగ్, ఇతర ఏఐ టెక్నాలజీలతో పరిచయం అవసరం. మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్స్, డేటా ప్రాసెసింగ్, ఎవాల్యుయేషన్ టెక్నిక్స్ నేర్చుకోవాలి.

సర్టిఫికేషన్స్ - కోర్సులు: దీనికి ప్రత్యేకమైన డిగ్రీలు అంటూ ఏమీ లేకపోయినా తాజా టెక్నాలజీలపై గట్టి పట్టు సాధిస్తే ఈ రంగంలోకి ప్రవేశించే అవకాశాలుంటాయి. సైన్స్, ఇంజినీరింగ్, ఇతర అనుబంధ కోర్సులు చదివినవారు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో లభించే ప్రాంప్ట్ కోర్సులు చేయడం ద్వారా అవకాశాలు అందుకోవచ్చు.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 14
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ అడ్వర్‌టైజింగ్, డిజిటల్ ఆర్డ్, డిజిటల్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సెర్చ్‌ఇంజిన్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c05e04

రిక్రూట్‌మెంట్
సంస్థ: యూజర్‌టెస్ట్ డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: రిక్రూట్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/13319c

మార్కెటింగ్
సంస్థ: ప్లా
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/001068

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: విటల్స్‌బాక్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2ce3b4

క్లయింట్ సర్వీసింగ్
సంస్థ: వెల్త్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 24
అర్హతలు: కేన్వా, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/40c3c3

కార్పొరేట్ సేల్స్
సంస్థ: హ్యాపీర్యాప్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: కంటెంట్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/a03afb

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: బ్లాంక్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 13
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సెర్చ్ ఇంజిన్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4e995f

ఆస్ట్రో సైంటిస్టు అవ్వాలని..

ఏడో తరగతి చదువుతున్న మా అబ్బాయి ఆస్ట్రో సైంటిస్ట్ అవ్వాలనుకుంటున్నాడు. మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లంటే ఇష్టం. స్కూల్లో ఐఐటీ కోచింగ్ క్లాసులకు కూడా హాజరవుతున్నాడు. తన ఆసక్తికి అనుగుణంగా.. ఇప్పటినుంచీ తనను ప్రోత్సహించాలంటే మేమేం చేయాలి?

– డి.రోహిణి



■ ఒకవేళ మీ అబ్బాయి ఆస్ట్రో సైంటిస్ట్ అవడం మీ అభీష్టమే అయితే, మీ కోరికలను పిల్లల ద్వారా తీర్చుకొనే ప్రయత్నం సరికాదు. దానివల్ల పిల్లలు విపరీతమైన ఒత్తిడికి గురి అవుతారు. అలా కాకుండా మీ అబ్బాయే ఆస్ట్రో సైంటిస్ట్ అవ్వాలనుకొంటే, కొంత కాలం వేచి ఉండండి. ఏడో తరగతి చదివే అబ్బాయికి ఇప్పుడుండే ఆసక్తి మరికొన్నాళ్లకు ఉండకపోవచ్చు. 12-13 సంవత్సరాల వయసులో పిల్లలు మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉండే వ్యాపకాలను ప్రోత్సహించండి. ఏడో తరగతి నుంచే ఐఐటీ కోచింగ్, సివిల్స్ కోచింగ్ అనే మార్కెట్ ఉచ్చులో పడకండి. పిల్లల మేధా పరిమితికి మించిన ఇంటర్ మ్యాథ్స్, ఫిజిక్స్ లాంటి సబ్జెక్టులను ఏడో తరగతి నుంచే నేర్చే ప్రయత్నం చేస్తే వారికి కొంతకాలం తరువాత చదువంటేనే విసుగొచ్చే ప్రమాదం ఉంది. ఐఐటీ ప్రవేశ పరీక్షకు ప్రత్యేక శిక్షణ కంటే, విద్యార్థుల్లో స్వతహాగా ఉండే జ్ఞానం, ప్రాథమిక అంశాల పరిజ్ఞానం, వాటి అనువర్తనం ముఖ్యం. మీ అబ్బాయికి ఆస్ట్రో సైంటిస్ట్ అవ్వాలన్న కోరిక కొన్నేళ్ళపాటు అంతే బలంగా ఉంటే, నిరభ్యంతరంగా ప్రోత్సహించండి.

ఈ వయసులో కొత్త విషయాలు నేర్చే బదులు, ప్రస్తుతం చదువుతున్న విషయాలను మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదివేలా ప్రోత్సహించండి. సబ్జెక్టును యాక్టివిటీస్, పజిల్స్ రూపంలో గ్రహించేలా చూడండి. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలు దైనందిన జీవితంలో ఎలా ఉపయోగపడతాయి, సమాజాభివృద్ధికి ఆస్ట్రో సైన్స్ ఎలా సాయపడుతోంది అనే విషయాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేయండి. మ్యాథ్స్ ఒలింపియాడ్, సైన్స్ ఫెయిర్ లాంటివాటిని మీ అబ్బాయికి పరిచయం చేయండి. వారి గమ్యాన్ని వారే సమర్థంగా ఎంచుకొనేలా ధైర్యాన్నివ్వండి. ఇంత చిన్న వయసు నుంచే వారి గమ్యాల్ని నిర్ణయిస్తే, కొన్నేళ్ల తర్వాత ఏవైనా కారణాలవల్ల ఆ ప్రయత్నంలో విఫలమైతే మానసిక కుంగుబాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. విజయం సాధించడంలో ఉన్న సంతోషాన్ని ఆస్వాదించడంతో పాటు, విజయ సాధనలో అపజయం పొందినప్పుడు ఎంత త్వరగా ఆ వైఫల్యం నుంచి బయటపడాలి అనే విషయాలపైనా పిల్లలకు అవగాహన కల్పించండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) డిజైన్/ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్) 185 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజినీరింగ్/ టెక్నాలజీ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

హెచ్ఏఎల్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

డిజైన్ ట్రెయినీ పోస్టులు.. ఏరోనాటికల్-9, ఎలక్ట్రికల్-12, ఎలక్ట్రానిక్స్-44, మెకానికల్-30 ఉన్నాయి. మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్) పోస్టులు.. కంప్యూటర్ సైన్స్-23, ఎలక్ట్రికల్-16, ఎలక్ట్రానిక్స్-13, మెకానికల్-30, ప్రొడక్షన్-5, మెటలర్జీ-3 పోస్టులు ఉన్నాయి. మొత్తం 185 పోస్టుల్లో ప్రత్యేక వర్గాలకు చెందిన అభ్యర్థులకు రిజర్వేషన్ ఉంటుంది.

జనరల్ అభ్యర్థులు 70 శాతం మార్కులతో .. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 60 శాతం మార్కులతో ఇంజినీరింగ్ డిగ్రీ పాసవ్వాలి. అభ్యర్థుల గరిష్ఠ వయసు 22.08.2023 నాటికి 28 సంవత్సరాలు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ఐదేళ్ల సడలింపు ఉంటుంది.

దరఖాస్తు ఫీజు రూ.500. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ హెచ్ఏఎల్ ఉద్యోగులు ఫీజు చెల్లించనవసరం లేదు.

సన్నద్ధతకు..

ఈ పరీక్షలో ఇంజినీరింగ్ సంబంధిత సబ్జెక్టులకు 100 మార్కులు కేటాయించారు. ఈ సబ్జెక్టుల మీద గట్టి పట్టు సాధిస్తే ఎక్కువ మార్కులు సంపాదించొచ్చు. గతంలో చదివిన సబ్జెక్టులే కాబట్టి కొంతవరకూ అవగాహన ఉంటుంది. మరింత దృష్టి పెడితే ఎక్కువ మార్కులు పొందొచ్చు.
● రీజనింగ్ విభాగంలో వెర్బల్, నాన్‌వెర్బల్, సింబల్స్, రిలేషన్‌షిప్స్, పోలికలు, భేదాలు మొదలైన వాటి మీద ప్రశ్నలు ఇస్తారు. ఇవన్నీ అభ్యర్థికి ఉండే తార్కిక పరిజ్ఞానం, అవగాహన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పరీక్షించేలా ఉంటాయి. అప్పటికప్పుడు చురుగ్గా, వేగంగా స్పందించి సమాధానాలు రాసే నేర్పు ఉంటే ఈ విభాగంలో మార్కులు సాధించవచ్చు.
● వర్తమాన వ్యవహారాల కోసం రోజూ వార్తాపత్రికను చదవాలి. ముఖ్యాంశాలను నోటుపుస్తకంలో రాసుకోవడం అలవాటు చేసుకోవాలి. పరీక్ష ముందు వీటిని ఒకసారి పునశ్చరణ చేసుకుంటే సరిపోతుంది.
● ప్రతి విభాగంలోనూ అంశాలవారీగా మాదిరి ప్రశ్నలను సాధన చేయాలి. పాత ప్రశ్నపత్రాల్లో ఏ తరహా ప్రశ్నలు వచ్చాయో గమనించాలి. ఆయా ప్రశ్నలను సాధన చేయాలి.
● వీలైనన్ని మాక్ టెస్టులు రాయడం అలవాటు చేసుకోవాలి. దీంతో నిర్ణీత వ్యవధిలోనే సమాధానాలను గుర్తించగలుగుతారు. ఇలాచేయడం మొదట్లో వీలుకాకపోయినా.. సాధన వల్ల వేగంగా రాయగల నేర్పు అలవడుతుంది.
● బలాలు, బలహీనతలను సమీక్షించుకుని వెనకబడిన అంశాలకు ఎక్కువ సమయాన్ని కేటాయించాలి.
● నెగెటివ్ మార్కులు లేవు. కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు గుర్తించి.. తెలియనివాటికి చివర్లో రాస్తే సమయం వృథా కాకుండా ఉంటుంది.

దరఖాస్తుకు చివరి తేదీ: 22.08.2023
వెబ్‌సైట్: http://www.hal-india.co.in/

ఎంపిక ఎలా?

ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దరఖాస్తులో పేర్కొన్న అర్హతల ఆధారంగా అభ్యర్థులను ఆన్‌లైన్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు. పరీక్ష తేదీ, సమయం, వేదిక వివరాలను ఈ-అడ్మిట్‌కార్డ్ ద్వారా తెలియజేస్తారు. దీన్ని అభ్యర్థులు హెచ్ఏఎల్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
● ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. ఏ భాషలో పరీక్ష రాస్తారనే విషయాన్ని దరఖాస్తు సమయంలోనే తెలియజేయాలి. ఆ తర్వాత మార్చుకునే అవకాశం ఉండదు. పరీక్షలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, మూడు పార్ట్‌లు ఉంటాయి. పార్ట్-1లో జనరల్ అవేర్‌నెస్ 20 ప్రశ్నలు, పార్ట్-2లో ఇంగ్లిష్ అండ్ రీజనింగ్ 40 ప్రశ్నలు, పార్ట్-3లో సబ్జెక్టు సంబంధిత ప్రశ్నలు 100 ఉంటాయి. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు చొప్పున.. మొత్తం 160 ప్రశ్నలకు 160 మార్కులు ఉంటాయి. నెగెటివ్ మార్కులు లేవు. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ పరీక్ష మార్కులకు 85 శాతం, ఇంటర్వ్యూ మార్కులకు 15 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ